# Official Spokesperson's response to a media query about Chinese MFA spokesperson’s comments on the recent visit of Hon’ble Vice-President of India to Arunachal Pradesh

October 13, 2021

## అరుణాచల్ ప్రదేశ్‌లో గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి ఇటీవలి పర్యటనపై చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఎఫ్ఏ) అధికార ప్రతినిధి వ్యాఖ్యల గురించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 13, 2021

**అరుణాచల్ ప్రదేశ్‌లో గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి ఇటీవలి పర్యటనపై చైనా ఎంఎఫ్ఏ అధికార ప్రతినిధి వ్యాఖ్యల గురించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా స్పందించారు:**

“చైనా అధికార ప్రతినిధి ఈ రోజు చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. అటువంటి వ్యాఖ్యలను మేము తిరస్కరిస్తున్నాము. అరుణాచల్ ప్రదేశ్ అనేది భారత్‌లో అంతర్గతమైన మరియు విడదీయలేని భాగం. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో పర్యటించిన విధంగానే భారతీయ నేతలు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో కూడా సర్వసాధారణంగా పర్యటిస్తుంటారు. భారతదేశంలో భాగమైన రాష్ట్రంలో భారతీయ నేతల పర్యటనలకు అభ్యంతరం చెప్పడమనేది నిర్హేతుకమే కాకుండా భారతీయ ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకపోవడమే అవుతుంది.

అంతేగాకుండా, మేము గతంలో చెప్పినట్లుగా ద్వైపాక్షిక ఒప్పందాలను చైనా ఉల్లంఘించి, యథాతథ స్థితిని మార్చేందుకు ప్రయత్నించడం అనేది భారత్-చైనా సరిహద్దు ప్రాంతంలోని పశ్చిమ సెక్టార్‌లో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు కారణం. కాబట్టి, సంబంధం లేని అంశాలను ముడిపెట్టకుండా ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రోటోకాల్స్‌కు పూర్తిగా కట్టుబడి ఉంటూ తూర్పు లద్దాఖ్‌లోని ఎల్ఏసీ వెంబడి ఉన్న మిగతా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చైనా పనిచేయగలదని మేము ఆశిస్తున్నాము.”

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 13, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.